2వ పాఠం ఏప్రిల్ 4-10

# దేవునిని తెలుసుకొనుటకు

## సబ్బాతు మధ్యాహ్నము ఏప్రిల్ 4

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆదికాండము 3:1-5; లేవి కాండము 20:26; 1 యోహాను 4:7-19; ఆది 2:7, మత్తయి1:23**

**కంఠతవచనం : "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము." యోహాను 17:3.**

దేవునితో మనకు ఒక బలమైన బాంధవ్యము ఉండాలని మనము కోరుకున్నట్లయితే ముందుగా మనమే దేవునిని గూర్చి బైబిలు ఏమి చెప్పుచున్నదో అనే విషయాలను జాగ్రత్తగా పరిశీలించబోవుచున్నాము. దేవుడు ఎవరు అనే విషయము ప్రజలకు తెలియదు. దేవుని ప్రేమను ప్రజలు అర్థము చేసుకొనలేకపోతున్నారు. విషాదకరమైన విషయమేమంటే దేవునిని లేక ఆయన ప్రేమను జనులు అర్థము చేసుకొనలేకపోవుచున్నందున వారు ఆయనను గురించి చెడునే ఆలోచిస్తున్నారు. ఇతర ప్రజలతో పంచుకొనమని దేవుడొక వర్తమానమును అనుగ్రహించెను. ఈ వర్తమానము దేవునిని గురించి బైబిలు సత్యము ఏమైయున్నదో వారికి బోధిస్తుంది. ఇది చాలా శక్తివంతమైనది. మనుష్యులను రక్షించగలదు. అందుచేత మనకు దేవుని యొక్క ప్రేమ, కృప, సొగసు మరియు సత్యము అనగానేమిటో వారు అర్థము చేసుకొనుటకు సహాయము చేయవలసియున్నది. ఈ భూమి మీద నివసించుచున్న ప్రజలకు దేవుని కృపకు సంబంధించిన కడవరి వర్తమానమును మనకు అందించవలెను. దేవుడు ప్రేమైయున్నాడనే విషయాన్ని ప్రజలందరికీ ఈ వర్తమానము చూపించును" – ఎలెన్ జివైట్, క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు, పుట 415"

దేవుని యొక్క ప్రేమను మనము పూర్తిగా వివరించలేము. అయితే బైబిలు దేవుని గూర్చి ఏమి చెప్పుచున్నదో ఆ విషయాన్ని మనము చెప్పగలుగుదుము. దేవుడు మరియు ఆయన యొక్క అనంతమైన ప్రేమలో ఇమిడియున్న అన్ని సంగతులను మనము తెలుసుకొనుట అసాధ్యమే. కాని దేవుని గూర్చి అధికముగా నేర్చుకొని గ్రహింప శక్తిని అనుగ్రహించమని ప్రార్థించినప్పుడు, ఆయనను అధికముగా ప్రేమించగలుగుదుము. ఈ విషయాలను గూర్చి ప్రార్థించినప్పుడు మన హృదయాల్లో ఆయనకు బహు సమీపముగా చేరి ఎదగాలనే కోరిక మనకు కలుగుతుంది. మన హృదయములలో దేవునికి దగ్గరైనపుడు ఆయన ప్రేమను ఇతరులకు చూపించగలుగుదుము.

ఏప్రిల్ 11, సబ్బాతు దినమును ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం ఏప్రిల్ 5

## దేవునిని గూర్చి ఒక అద్భుతమైన దృశ్య వివరణము

దేవుని గురించి బైబిల్ ఒక అద్భుతమైన దృశ్య వివరణను అందించుచున్నది. మనము ఈ భూమి మీద ఎందుకు నివసించుచున్నామో బైబిలు వివరించుచున్నది. దేవుడు మనలను ప్రేమించుటయే గాక సమస్తము ఆయన స్వాధీనములో లేక వశములో ఉన్నవని బైబిలు బోధించుచున్నది.

బైబిలులోని మొదటి పుస్తకమైన ఆదికాండము నుండి చివరి పుస్తకమైన ప్రకటన గ్రంథము వరకు దేవుని గురించే మనము చదువుకొనుచున్నాము. బైబిలు మరియు యేసు దేవుని గురించే మనకు వివరించుట జరుగుచున్నది. దేవుడు సర్వాధికారియని బైబిలు సాక్ష్యమిచ్చుచున్నది. (యోబు 1:12) దేవుడు సమస్తమును ఎరుగును. (యెషయా 46:9,10) దేవుడు న్యాయమైనవాడు. (యెషయా 30:18) దేవుడు కృప చూపువాడు. (ద్వితీ 7:9) దేవుడు మన యెడల ప్రేమ, ఓర్పు కలిగియున్నాడు. (రోమా 2:4) దేవుడు జ్ఞానము గలవాడు. (1 కొరింథీ 2:7) దేవుడు తనప్రేమ మరియు ఉపకార స్వభావముతో మనలను రక్షించుచున్నాడు. (2 కొరింథి 12:9) దేవుడు మనలను క్షమించుచున్నాడు. ( మత్తయి 6: 14) మన జీవితముల కొరకు దేవునికి ఒక ప్రణాళిక ఉన్నది. (యిర్మియా 29:11) దేవుడు మనలను మృతులలో నుండి సజీవులుగా లేపనైయున్నాడు. (యోహాను 11:25) దేవుడు బలవంతుడైన రాజు (కీర్తన 47:8) దేవుడు శాశ్వతమైనవాడు. (ద్వితీయో 33:27) ఇంకా ఎన్నో విషయాలను దేవుని గూర్చి బైబిలు మనకు చెప్పుచున్నది. బైబిలు మనకు అందించుచున్న సత్యము మనము దేవునిని ప్రేమించుటకు, ఆయనతో ఒక బంధుత్వమును కలిగి యుండుటకు సహాయపడుచున్నది. మనము దేవునిని గురించి ఎంత ఎక్కువ తెలుసుకుంటే అంత ఎక్కువగా ఆయనను ప్రేమించుదుము. మన హృదయముల ద్వారా ఆయనతో సన్నిహిత సంబంధమును కలిగి యుండాలని కోరుకుంటున్నాము.

దేవుని యొక్క ప్రేమను అనుమానించిన మొదటి వ్యక్తి ఎవరు? లూసీఫరు మొదటిగా శంకించాడు. దేవునిని గూర్చి లూసిఫరుకు కలిగిన అనుమానముల ఫలితముగా పరలోకములో యుద్ధము జరిగెను. అప్పటి నుండి ప్రజలను మిక్కిలి పనిగలిగియుండే విధముగా సాతానుడు (లూసీఫరు) ఎప్పటి కప్పుడు నూతన మార్గములను, విధానాలను కల్పించుచున్నాడు. దేవుని గూర్చి మనము ఎక్కువ విషయాలను నేర్చుకొనకుండా సాతానుడు చేయుచున్నాడు. – ఎలెన్ జి వైట్ సంఘమునకు సాక్ష్యములు సంపుటి 5, పుట 740. మనము అబద్ధమును నమ్ముచున్నంత కాలము దేవుని గురించి మన నమ్మకము ఏమైనప్పటికి సాతానుకు అభ్యంతరముండదు.

**హవ్వతో సర్పము (సాతాను) యొక్క సంభాషణను ఆదికాండము 3:1-5లో చదువుడి.. సర్పము యొక్క ప్రణాళిక ఏమిటి? దేవుని గురించి సర్పము హవ్వకు చెప్పిన అబద్ధములేవి?**

హవ్వకు సాతానుడు ఇచ్చిన వర్తమానము ఈ విధముగా నున్నది. "మీనుండి దేవుడు రహస్యములను దాచిపెట్టుచున్నాడు. మేలైనది మీరు కలిగి యుండకూడదని దేవుని ఉద్దేశము. దేవుడు నీవు సమ్మదగిన వాడు కాదు. మనకు కూడా నేడు ఈ అబద్ధములనే సాతానుడు చెప్పుటకే ప్రయత్నిస్తున్నాడు. సాతాను యొక్క ప్రణాళికలను గూర్చి మనకు తెలియజేయుటకు ఎలెన్ జి వైట్ ఈ విధముగా వ్రాసెను. దేవునికిని సాతానుకు మధ్య లోక వ్యాప్తముగా జరుగుచున్న యుద్ధము యొక్క ఆరంభము నుండి దేవునిని గూర్చి అబద్ధములనే చెప్పుచున్నాడు" దేవుని యొక్క ధర్మ శాస్త్రమును మనుష్యులు తిరస్కరించునట్లు సాతానుడు ప్రయత్నించుచున్నాడు. పితరులు మరియు ప్రవక్తలు పుట 338.

**మన జీవితములో దేవుని గురించి బోధించిన కొన్ని అబద్ధ భావములు ఏమిటి? గతములో నీ ప్రవర్తన, దేవుని గూర్చి ఒక అబద్ధ పటమును ప్రజలకు చూపించిన దాఖలా ఏమైనా వున్నాదా? నీ జవాబు అవునైతే పరిశుద్ధాత్మ సహాయముతో ఆ పరిస్థితిని మార్చుటకు నీవేమి చేయగలవు? నీచుట్టు ప్రక్కలున్న ప్రజలకు దేవుని యొక్క ప్రేమను నీవెట్లు చూపించగలవు?**

**సోమవారం** **ఏప్రిల్ 6**

## దేవుడు పరిశుద్ధుడై యున్నాడు (లేవీ కాండము 20:26)

అనుదిన జీవితములో "పరిశుద్ధమైన" అనే పదము ప్రజలు తరచుగా వాడే పదము కాదు. మన చుట్టూ బహు తక్కువ పరిశుద్ధమైన విషయాలను చూస్తాము గనుక ఆ పదమును తరచుగా ఉపయోగించవలసిన అవసరము మనకు కలుగకపోవచ్చును. కాలము ప్రకారము చూచినప్పుడు విశ్రాంతి దినము పరిశుద్ధమైయున్నది. అదే విధముగా సహజముగానే దేవుడు పరిశుద్ధుడు. అయితే మన యెడల దేవునికున్న ప్రేమను ప్రక్కన పెడితే మన అనుదిన జీవితములో చూడటానికి అనేకమైన పరిశుద్ధమైన విషయాలు కనిపించుట లేదు. నీవు బైబిలును అధ్యయనము చేసిన యెడల దేవుడు పరిశుద్ధుడు అని నీవు తెలిసికొందువు. అయితే దాని యధార్థమైన అర్థము ఏమిటి?

**లేవీ కాండము 20:26, 1 సమూ 2:2, యెషయా 57:15 మరియు యెహెజ్కేలు 38:23 చదువడి. దేవుని గురించి ఈ వాక్యములు ఏమి చెప్పుచున్నవి?**

దేవుడు పరిశుద్ధుడు. దుష్టత్వము మరియు పాపము నుండి సంపూర్ణముగా ఆయన వేరైనవాడు. ఆది నుండి అంతము వరకు దేవుడు నూటికి నూరు శాతము మంచి నీతి గలవాడు, పరిశుద్ధుడు. ఆయన ప్రేమ స్వార్థముతో కూడినదికాదు. మనము నిన్నటి పాఠములో చూచినట్లు దేవునికి అంతయు తెలుసు. అయితే ఆయనకు పాపము తెలియదు. అందుచేత మన యెడల ఆయనకున్న ప్రణాళికలు పరిశుద్ధమైనవి. మేలుకరమైనవే గాని అవి కీడు చేసేవికావు. ఆయన పరిశుద్ధుడు కాకపోయినను అంతయు తెలిసి ఒక దేవుని నమ్ముదువా? అవును నమ్మము. అటువంటి దేవుడంటే మనము భయపడుదుము.

ఇంకా నిన్న మనము తెలుసుకొనిన ప్రకారము దేవుడు సర్వశక్తిమంతుడు. దేవుని యొక్క శక్తి పరిశుద్ధమైనది. దేవుడు సర్వశక్తిమంతుడైయుండి పరిశుద్ధుడు కాని ఒక దేవుని

గురించి నీ మనస్సులో ఊహించుకో. బహుశా అతను శక్తిమంతుడైన దుష్టదేవుడైయుండవచ్చును. అయితే దేవుడు పరిశుద్ధుడు గనుక మనము ఆయనను ప్రేమించి నమ్మవచ్చును. దేవుడు పరిశుద్ధుడై యున్నాడని మనము నమ్మితీరాలి. అప్పుడు దేవుడు ఎదురైయున్నాడనే విషయము మనము అర్ధము చేసుకొందుము. విచారకరమైన విషయమేమిటంటే ఎక్కువ మంది ప్రజలు దేవుని గూర్చి ఈ ప్రాముఖ్యమైన బైబిలు సత్యమును అర్థము చేసుకొనలేకపోతున్నారు.

దేవునితో కలిసిన కొందరు బైబిలులో పేర్కొబడిన జనులను గురించి ఆలోచించుడి: మోషే, యెషయా, యెహెజ్కేలు, దానియేలు మరియు యోహాను.. వారు దేవునితో మొదటగా కలిసినప్పుడు ఏమిచేశారు. వారు ధరించిన చెప్పులను తీసివేసి దారి ముఖములను కప్పుకొనిరి. లేక మరణించిన వారివలె నేలమీద పడిపోయేవారు. మానవులముగా మనము పాపులము. మనము పరిశుద్ధులము కాదు. దేవుని చూచినప్పుడు మనము నిలువబడి ఉండలేము. దేవుని యొక్క ముఖమును చూచిన ఏ నరుడు బ్రతికి యుండలేడు. అదేరీతిగా ఎలెన్ జి వైట్ కలలో ఆమె దేవుని చూచెను. ఆమె తరచుగా “మహిమ” “మహిమ” “మహిమ” అని మొఱ్ఱపెట్టుకొనేవారు. ఆమె స్వప్నములో ఏమి చూచినదో మనము అర్థము చేసుకొనుటకు ఈమాట మనకు సహాయపడుతుంది. అవును ఇందులో ఆశ్చర్యము లేదు. ఎందువలనంటే ప్రకటనలో పేర్కొనబడినట్లు ఆ నాలుగు జీవులు కూడా ఆ మాటలను ఉచ్చరించేవారు” అని భూత, వర్తమాన భవిష్యత్ కాలములలో వుండు సర్వాధికారియు దేవుడునగు ప్రభువు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని రాత్రింబగళ్ళు చెప్పుచుందురు” (ప్రక 4:8)

నూటికి నూరు శాతము దేవుడు పరిశుద్ధుడని తెలుసుకొనుట అనే విషయము నిన్ను ఏ విధముగా నిరీక్షణతో నింపును? ఈ బైబిలు సత్యము నిన్ను ఏ విధముగా మార్పు చేయును? ఈ భావము నీలో కలుగుట వలన నీవు కూడా పరిశుద్ధ జీవితమును జీవించుటకెట్లు సహాయపడుతుంది?

**మంగళవారం** **ఏప్రిల్ 7**

## దేవుడు ప్రేమా స్వరూపి (1 యోహాను 4:7-19)

దేవుని గూర్చి మరియు ఆయన ఏమైయున్నాడు అనే విషయమును మాట్లాడేటప్పుడు ఎక్కువ మంది క్రైస్తవులు ప్రేమ అనే పదమును ఉపయోగిస్తారు. ‘దేవుడు ప్రేమా స్వరూపి’ అని 1 యోహాను 4:8 చెప్పుచున్నది. గమనిస్తే “దేవుడు ప్రేమించుచున్నాడు అని యోహాను చెప్పుటలేదు. దేవుడు ప్రేమాస్వరూపి అని యోహాను చెప్పుచున్నాడు. దేవుడు ఎవరైయున్నాడు అని అడిగితే ప్రేమై యున్నాడు అనే జవాబు వస్తుంది.

దేవుని యొక్క ప్రేమను అర్థము చేసుకొనుటకు కొంతమంది ప్రజలకు చాలా కష్టమౌతుంది. బహుశ గడచిన కాలములో వారు కలిగియున్న బాంధవ్యములలో ప్రేమలో దించియుండవచ్చును. అందుచేత ప్రేమను గురించిన వారి భావములు సంపూర్ణమైనవి

కాకపోవచ్చును. దేవుని యొక్క ప్రేమను గూర్చిన మన భావములు బైబిలు నుండి కలిగినవై యుండాలి. దేవుడు మరియు ఆయన ప్రేమకు సంబంధించిన సత్యము బైబిలు మనకు చూపిస్తున్నది.

**ప్రేమను గురించి మనకు 1 యోహాను 4:7-19 ఏమి వివరించుచున్నది?**

దేవుని యొక్క ప్రేమ సంపూర్ణమైనది మరియు ఉచితమైనది. దేవుని యొక్క ప్రేమ మనలను ఆయనతో ఒక బాంధవ్యములోనికి జతచేయును. మన యెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగిన వారమై దాని నమ్ముకొనియున్నాము. దేవుడు ప్రేమాస్వరూపియై యున్నాడు. ప్రేమ యందు నిలిచియుండు వాడు దేవుని యందు నిలిచియున్నాడు. దేవుడు వానియందు నిలిచియున్నాడు. (1 యోహాను 4:16) దేవుడు మనలను తన స్వరూపమందు సృష్టించెను. (ఆది 1:27) అందుచేత మనము దేవుని పోలికలో వున్నాము. మనము ప్రేమించుటకును, ప్రేమను పొందుటకును దేవుడు సృష్టించెను, ప్రేమ అనే పదమునకు హెబ్రీ భాషలో "హెసెడ్" అనే ప్రాముఖ్య పదము వాడబడెను. మనుష్యుల యెడల దేవునికున్న ప్రేమను అర్థము చేసుకొనుటకు ఈ పదము మనకు సహాయ పడుతుంది. దేవుని ప్రేమ విడువనిది, సంరక్షించేది, నమ్మదగినది. దేవుడు మనలను ప్రేమించుచున్నాడు గనుక ఆయన మనలను కాపాడును. మనము ఆయనను నమ్మవలెను. దేవునికి అనేకమైన వేర్వేరు నామములున్నవని బైబిలు పేర్కొనుచున్నది. దేవుని యొక్క నామములు ఆయన ప్రేమలో వున్న మాధుర్యమును బాగుగా అర్థము చేసుకొనుటకు మనకు సహాయపడును. ఉదాహరణగా దేవుని యొక్క రెండు నామములను, వాటి భావమును ఈ క్రింద పొందుపరచబడెను.

**అదోనై :** ఈ నామమునకు "సర్వలోకనాథుడు. ఆయనే శాశ్వత కాలము రాజు. ప్రభువునైయున్నాడు." అనే అర్థము. దేవుడు చేసిన వాగ్దానమును బట్టి ఈ నామముతో పిలువబడెను. (ఆది 15:2, న్యాయాధిపతులు 6:15, మలాకి 1:6, కీర్తన 97:5)

**యావెహ్ యీరె:** నాకు అవసరమైన వాటిని దేవుడు నాకు అనుగ్రహించును అనే భావము ఈ నామములో ఇమిడియుంది. (ఆదికాండం 22:13,14)

దేవుని ప్రేమకు ఉదాహరణ- యేసు (యోహాను 3:16 యేసు పాపుల కొరకు మరణించెను. (రోమా 5:8) యేసును మనకనుగ్రహించుటకు దేవుడు నిరాకరించగలడు. అయితే ఈ వరమునను గ్రహించుటకు నిరాకరించలేదు. దేవుని నుండి పాపము మనలను వేరుచేసెను గనుక (యెషయా 59:1,2) దేవుని నుండి వేరైన మనలను ఆయనతో జత చేయుటకు యేసు వచ్చెను. (యెహాను 12:32) యేసు యొక్క జీవితము దేవుని ప్రేమను మనకు చూపించెను (యోహాను 14:9, హెబ్రీ 1:3)

**దేవుని నామములలో ఎక్కువసార్లు ఆయన పరిశుద్ధుడు అని మనకు చూపించుచున్నవి. ఈ నామములు దేవుడు ప్రేమాస్వరూపి అని కూడా చూపించుచున్నవి. 1 కొరింథీ 13 చదువుడి. ప్రేమ అనే పదమును ఎక్కడ చూచినా దేవుడు అనే పదముతో పూరింపబడెను. దేవుని గూర్చి తెలియజేయుటకు మారుగా వాడిన ఈ పదము నీకు ఏమి బోధిస్తుంది? నీపేరు స్థానములో ప్రేమ అనే పదము పూరించుము. దేవుని వలె నీవు కూడా ఎంత మంచిగా ప్రేమించగలుగుదువు?**

బుధవారం ఏప్రిల్ 8

## మనలను నిర్మించిన దేవుడు (ఆది 2:7)

బైబిలులోని మొదటి మాటలు ఏమిటి? ఆ మాటలు మీ హృదయములో ఈ పాటికి ముద్రింపబడి వుంటాయి. ఆదియందు దేవుడు (ఆది 1:1) ఈ వాక్యములో దేవుడు అనే పదమునకు హెబ్రీ భాషలో ఎలోహీమ్ అనే పదము వాడబడెను. ఎలోహీమ్ అనగా అబద్ధ దేవతలు లేక దేవుళ్లు అనే భావము కూడా వున్నది. దేవుడు నిర్మించిన వాటితో ఆయనకు గల సంబంధమును బట్టి "ఎలోహీమ్" అనగా సర్వశక్తిమంతుడైన దేవుడు అనే భావము కూడా ఆ పేరులో ఇమిడియున్నది. దేవుని గూర్చి ప్రతి విషయమును అర్థము చేసుకొనలేకపోవచ్చును. అయితే సమస్తము ఆయన వశమున వున్నవి. దేవుడు ఎంత శక్తిమంతుడంటే కేవలం ఆయన స్వరముతో శూన్యములో నుండి ఆయన దేనినైనను సృష్టించగలడు.

ఆదికాండము 2వ అధ్యాయము దేవునికి వేరొక నామమును సూచిస్తున్నది. యావెహ్ అనే దేవుని యొక్క ఈ పేరు ఆయనకున్న వేరొక పేరైన "ఎలోహీమ్"తో సంబంధము కలిగి యున్నది. (యావెహ్ ఎలోహీమ్) సర్వశక్తిమంతుడు అనే భావమును కలిగియున్న "ఎలోహీమ్" అనే దేవుని నామము యావెహ్ అనే దేవుని యొక్క మరో నామము కూడా సమానమైన భావమును కలిగియున్నది. అయితే యావేహ్ అనే పేరు దేవునికి ఎక్కువ వ్యక్తిగతముగాను లేక స్వకీయమైనది గాను గుర్తించబడుట వలన బైబిలు గ్రంథ కర్తలు దేవుని యొక్క వాగ్దానాల విషయమై మాట్లాడినప్పుడు వారు తరచుగా దేవుని నామము "యావేహ్"గా వ్రాయడం సంభవించినది. దేవుడు ఎల్లప్పుడు తన ప్రజలతో ప్రేమను తెలియపరచే బంధుత్వము కలిగి యుండాలని ఆయన వాగ్దానము సూచిస్తుంది.

**బైబిలు దేవుని గూర్చి ఆది 1:1, ఆది 2:7తో ఏమి చెప్పుచున్నదో ఒకదానితో ఒకటి పోల్చి చూడుడి. మీరు అక్కడ గమనించిన విషయమేమిటి?**

ఆది 2:7లోని కథనమును మీ దృష్టిలో పెట్టుకొని ఒక చిత్రపటమును ఊహించుకొనండి. "దేవుడు నేలపై తన మోకాలిపై వాలి, తన చేతులను ఉపయోగించి మన్నుతో మొదటి మానవుని నిర్మించెను అని ఊహించుకొండి. దేవుడైన యెహోవా నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" (ఆది 2:7) గమనించండి. దేవుడు ఆదామును నిర్మించినపుడు అతనికి ఎంత సమీపముగా వచ్చియున్నాడో చూడండి. ఆదాము యొక్క నాసికా రంధ్రములలో దేవుడు తన జీవవాయువును ఊదెను. దేవుడైన యెహోవా లేక యావేహ్ స్వకీయమైన దేవుడు మనకు వున్నాడు అని ఒక పటమును మనకు చూపించుచున్నాడు. దేవుని గూర్చి మనము అర్థము చేసుకొనుటకు వీలుగా దేవుడు కలిగియున్న రెండు నామములను బైబిలు యొక్క మొదటి రెండు ఆధ్యాయాలలోనే గ్రంథకర్తయైన మోషే ఉపయోగించెను.

"ఎలోహీమ్" అనే దేవుని నామము ఆయన సర్వశక్తిమంతుడనే భావమును చూపిస్తుంది. అదే సమయములో "యావేహ్" అనే దేవుని యొక్క మరొక నామము ఆయన

మనకు బహు సమీపముగా వున్నాడు అనే భావమును చూపుతుంది. దేవుని రెండు నామములు కూడా ఆయన యొక్క ముఖ్య లక్షణములను సూచిస్తున్నవి: "దేవుని వశము మరియు దేవుని ప్రేమ" పౌలు మార్సు దేవతా కొండపై నిలుచుండి ఏథెన్సు నగరవాసులతో ఈ విధముగా మాట్లాడెను. "ఆయన మనలో ఎవనికి దూరముగా ఉండువాడు కాడు. మనము ఆయన యందు బ్రదుకుచున్నాము. చలించుచున్నాము. ఉనికి కలిగి యున్నాము (అపో.కా. 17:27, 28) దేవుని గూర్చి బైబిలు ప్రకారము నేర్చుకొనాలి. అంతట దేవునితో ఒక బాంధవ్యములో ఎదుగుటకు అవకాశముంటుంది. బైబిలులో వున్న ఏవో కొన్ని భాగాలే కాకుండా అన్నిటిని చదవాలి. దేవుని గూర్చి ఎంత ఎక్కువ నేర్చుకొనగలమో అంత ఎక్కువగా ఆయనను ప్రేమించగలుగుదుము.

**యోబు 36:24-33, యోబు 37లో ఎలీహు దేవుని గూర్చి ఏమి వివరించాడో చదువుడి, అటు తరువాత యోబు 38, 39లో దేవుడు తన అధికారమును గూర్చి చేసిన ప్రకటనను చదువుడి. దేవుని గూర్చి ఈ వాక్యాలు ఏమి బోధించుచున్నవి?**

## గురువారం ఏప్రిల్ 9

## ఇమ్మానుయేలు, దేవుడు మనకు తోడైయున్నాడు (మత్తయి 1:23)

**మీరు దేవుని ప్రేమను గురించి ఎవరికైనా చెప్పాలనుకున్నట్లయితే ఏ విధంగా వివరించగలరు? బైబిలు నుండి ఏ ఉదాహరణను మీరు ఎన్నుకుంటారు?**

అయితే దానికి యేసే మంచి ఉదాహరణయై యున్నాడు. యేసు మనకు దేవునిని చూపించుచున్నాడు. ఈ బైబిలు సత్యమును గూర్చి అనేక బైబిలు వచనములు ధృవీకరించుచున్నవి. అయితే ప్రత్యేకించి యోహాను 14:9లో చాలా ప్రముఖముగా యేసు ఒక విషయాన్ని మనకు తెలియజేయుచున్నాడు. "నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడు అని వివరించెను. దేవుని గురించి నీవు ఇంకా ఎక్కువ తెలుసుకొనగోరుచున్నావా? యేసు వైపు చూడుము. ఆయన మాటలు, క్రియలు, ప్రవర్తన మరియు ఆశ్చర్యకరమైన ఆయన ప్రేమ ఇవన్నియు కూడా, దేవుడు మనలను గురించి ఏమి ఆలోచించుచున్నాడు మరియు మనయెడల ఆయనకున్న ప్రేమను చూపించుచున్నవి.

యేసు యొక్క జీవితమును బైబిలులోని నాలుగు సువార్తలు అనేక కథనముల ద్వారా వివరించెను. ఈ వృత్తాంతములన్నియు యేసును గూర్చి పరిపూర్ణ దృశ్యమును మనకు అందించుచున్నవి. మత్తయి ఒక యూదయ గ్రంథకర్త. మత్తయి సువార్త ప్రత్యేకించి యూదుల కొరకు వ్రాయబడెను. రక్షకుడైన యేసు దేవుని యొక్క వాగ్దానములన్నింటిని గైకొనెను. యేసు ఇహలోకములో జీవించినప్పుడు చేసిన కార్యములను గూర్చి మార్కు తాను వ్రాసిన సువార్తలో పేర్కొనెను. యేసు నిరంతరము ఇతర ప్రజలను గురించే ఆలోచించేవాడు. తండ్రి తనను ఏమి చేయమని కోరెనో, అనగా తన తండ్రి చిత్తమును నెరవేర్చుటకే ఆయన ప్రయాసపడేవాడు. లూకా తన సువార్త ద్వారా యేసు యొక్క ప్రేమను గురించి వివరించాడు. యేసును గూర్చి ఏమి చదువుచున్నామో, దానియందు మనము నమ్మకముంచుటకు లూకా వివరించిన యేసును గూర్చిన వృత్తాంతము మనకు సహాయపడుతుంది (లూకా 1:3;4).

దేవుని కుమారుడైన యేసు, ఒక మానవునిగా ఈ భూమి మీద జన్మించెను. అనే విషయాన్ని యోహాను వ్రాసిన సువార్తలో తెలియపర్చెను. యేసు తాను ఎవరైయున్నాడో అని చెప్పిన ఆ యేసును యోహాను మనకు తన సువార్త ద్వారా చూపించెను. ఈ బైబిలు సత్యము ఒక నూతన జీవితముతో మన హృదయములను నింపును, నాలుగు సువార్తలు కూడా యేసును గూర్చే మనకు వివరించెను. అయితే గ్రంథకర్తలైన ఆ నలుగురు ఒకే విధముగా ఆలోచించలేదు. అందుచేత వారు యేసు యొక్క వృత్తాంతమును వేర్వేరు విధములుగా వర్ణించారు. ప్రతి గ్రంథకర్త తన స్వకీయ అనుభవము ప్రకారము లిఖించెను. సువార్తలలోని ప్రతి వృత్తాంతము యేసును గూర్చి మనకు ఎక్కువ జ్ఞానమును అనుగ్రహించుచున్నది. వివిధ రకాలైన ప్రజల యొక్క అవసరాలను సువార్త వృత్తాంతములు తీర్చుచున్నవి.

ఎలెన్ జి వైట్, చేవ్రాత ప్రతి 105, 1900. నీవు చదివిన చివరి సువార్త ఏది?

**మత్తయి 1:23లో యేసుకు ప్రత్యేకమైన నామము ఇవ్వబడెను. ఈ నామము ఎందువలన అంత ప్రత్యేకమైనది? దేవుని యొక్క ప్రేమను మనము అర్థము చేసుకొనుటకు ఆ ప్రత్యేక నామము ఎట్లు సహాయపడును? మత్తయి 28:20 చదువుడి. ఈ వాక్యం యొక్క చివరి భాగమును మరొకసారి పరీక్షించుడి. మత్తయి 28:20ని మత్తయి 1:23తో పోల్చి చూడండి.**

"దేవుని యొక్క ప్రేమ " అనే అంశము చాలా పెద్దది. దానిని గురించి నేడు మనము చాలా తక్కువ మాట్లాడుచున్నాము. మనము ఊహించుకొనగలిగిన దానికంటే దేవుడు ఎంతో ఆశ్చర్యకరుడు. పరలోకములోను మరియు నూతన భూమి మీద ఆయనను గూర్చి శాశ్వత కాలము నేర్చుకుంటూనే వుంటాము.

దేవుడు మన స్తుతికి అర్హుడు. దేవుడు ఎవరైయున్నాడు. ఆయన ఏమి చేసెను. ఆయన ఇప్పుడేమిచేయచున్నాడనే విషయాలను గురించి ఆయనను స్తుతించుడి. బైబిలు ఇప్పుడేమిచెప్పుచున్నదో వాటి నిమిత్తమై దేవునిని స్తుతించుట మరువవద్దు. నీవు నాకు ..............................యున్నందుకు నీకు వందనము దేవా. (ఇక్కడివ్వబడిన ఖాళీలో నీకు నచ్చిన బైబిలు వాక్యముతో పూరించుడి).

**శుక్రవారం** **ఏప్రిల్ 10**

## అదనపు అధ్యయనము

ప్రతి వారికి తన యొక్క ప్రేమను చూపించవలెనని దేవుడు తన ప్రజలను ఆహ్వానించుచున్నాడు. ఆ కార్యమును నెరవేర్చుటకు ముందుగా మనము దేవునిని గురించి వ్యక్తి గతముగా తెలుసుకొనవలెను. దేవునిని గురించి తెలుసుకొనుటకు పరిపూర్ణమైన మార్గము ఏమిటంటే బైబిలులో ఆయనను గురించి ఏమి వ్రాయబడినదో దానిని ముందుగా చదవాలి.

ఒక మానవ మాత్రుడైన తండ్రి తన కుమారుని యెడల చూపించే ప్రేమను దేవుడు చూపించే ప్రేమతో పోల్చి చూడకూడదు. ఎవరు కూడా దేవుని యొక్క ప్రేమను వివరించలేరు. దేవుని యొక్క ప్రేమకు సంబంధించిన సర్వ సత్యమును ఏ ఒక్కరూ వ్రాయలేదు. నీ అనుదిన

జీవితములో దేవుని యొక్క ప్రేమ ఏ విధముగా ఉన్నదనే విషయాన్ని నీవొకసారి ఆలోచించుకో. దేవుని యొక్క ప్రేమను అర్థము చేసుకొనుటకు నీవు బైబిలును చదవవచ్చును. అయితే దానిని మనము పూర్తిగా గ్రహించలేము. ఎంత నేర్చుకున్నను దేవుని ప్రేమను గురించి నేర్చుకొనుట అనేది తరగని ఒక అంశము. ఎంత నేర్చుకున్ననూ ఇంకా మిగిలే వుంటుంది. దేవుడు మనలను ఎందుకు ప్రేమించెను. ఆయన పాపుల కొరకు మరణించు నిమిత్తము తన కుమారుని ఎందుకు ఒక మానవునిగా ఈ లోకములోనికి పంపించెను అనే విషయాలు అర్థము కానటువంటివి. అయితే సాధ్యమైనంత వరకు దేవుని యొక్క ప్రేమను గురించి అర్థము చేసుకొనుటకు మనము ప్రయత్నిస్తూనే వుండాలి. యేసు యొక్క జీవితమును గూర్చి మనలను రక్షించు నిమిత్తము దేవునికున్న ప్రణాళికను గురించి మనము ఆలోచన చేయాలి. బైబిలు ఎక్కువగా అధ్యయనము చేసిన యెడల ఈ ప్రాముఖ్యమైన బైబిలు సత్యములను ఎక్కువ వివరమగా అర్థము చేసుకొనగలము. ఎలెన్ జి వైట్ సంఘమునకు సాక్ష్యములు సంపుటి 5, పుట 740

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. ఈ వారము సబ్బాతు బడి పాఠముల ద్వారా దేవుని గురించి నీవు నేర్చుకొనిన విషయాలేమిటి ? ఆలోచించి ఏ భావము నిన్ను ఎక్కువగా ఆకర్షించినది? నీకు ఇష్టమైన విషయమేమిటి? దేవుని గురించి కొంచెము వివరముగా అర్థం చేసుకొనుటకు అదెట్లు నీకు సహాయపడినది?
2. దేవునితో నీ బాంధవ్యము బలముగా ఎదుగునట్లు నీవింకా చదువవలసిన విషయాలు ఏమిటి?
3. మీ కుటుంబ సభ్యునితో గాని లేక స్నేహితునితో గాని కలిసి క్రీస్తు యొద్దకు మెట్లు అనే పుస్తకములోని మొదటి ఆధ్యాయము చదువుడి. ఇద్దరు కలిసి చర్చించుకోండి. యేసుని గూర్చి మరియు దేవునిని గూర్చి మీ చర్చలో కలిగిన నూతన భావములు లేక సత్యము ఏమిటి? ఈ అధ్యాయము ఏ విషయమును గూర్చి నిన్ను ఎక్కువగా ఆలోచింపచేయుచున్నది?
4. దేవుని గురించి అనేక మంది అబద్ధ విషయాలను లేక భావములను నమ్ముతున్నారు. దేవుని గూర్చిన సత్యమును మానవులతో పంచుకొనుటకు యేసు ఈ లోకములోనికి వచ్చెను. దేవుని ప్రేమను గురించిన బైబిలు సత్యమును ఇతరులతో పంచుకొనుటకు నీవేమి చేయగలవు?
5. సోమవారం సబ్బాతు బడి పాఠం నుండి నీవు నేర్చుకొనిన విషయమును గూర్చి మరికొంత ఆలోచించు. నిజముగానే మనము పాపులము, పరిశుద్ధులము కాదు. అదే సమయములో దేవుని ప్రజలు పరిశుద్ధ జీవితమును జీవించాలని బైబిలు బోధిస్తుంది. దేవుడు పరిశుద్ధుడు మనము కూడా పరిశుద్ధముగా వుండాలని ఆయన మనలను ఆహ్వానించుచున్నాడు. పరిశుద్ధముగా జీవించుటంటే దాని అర్థమేమి? జవాబు కొరకు 1 పేతురు 1:13-16, రోమా 6.22 మరియు హెబ్రీ 12:14 చదువుడి

❋✶❋